1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేపై బురదచల్లడం మానుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు బురదచల్లడం మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆనందకుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 523 సర్వేనంబర్లో జరిగిన కేసులకు సంబంధించి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు. 528 సర్వేనంబర్ లో దళారులు పేదవారిని మోసం చేసి ఆ ప్రభుత్వ భూములను కాజేస్తుండడంతో ప్రభుత్వ అధికారులు విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.ఆ స్థలాల్లో ఇబ్బందులు పడిన పేదవారికి న్యాయం చేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల కట్టిస్తామని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందన్నారు.ఎన్నికలు వస్తున్నాయని గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో హడావిడి చేసినట్లు ఆరోపించారు. ఎలాంటి ప్రొసిడింగ్స్ లేకుండా శంకుస్థాపనలు చేశారన్నారు. రూ.100 కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు. పైపైన మెరుగులు దిద్దారని ఆరోపించారు. ఇటీవలే పట్టణంలో భారీ వర్షాలకు వరదలు వస్తే ఎమ్మెల్యే వెంటనే కౌన్సిలర్లు, అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించలేదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,నాయకులు లక్ష్మణ్ యాదవ్. విజయ్ కుమార్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో భూకబ్జా

- ఎకరం భూమిని కాజేసిన అన్న
- కలెక్టర్,సీఐ,ఎస్సై తహశీల్దార్‌లకు బాధితుల ఫిర్యాదు



నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని కిషన్ గూడ గ్రామానికి బాదితుడు కల్మి కేశవులును అతని సొంత అన్న అయిన కల్మి అంజయ్య రుణమాఫీ చేపిస్తానని చెప్పి ఆధార్ లింక్ చేయాలని తహశీల్దార్ కార్యాలయానికి తీసుకుని వచ్చి లింగం పల్లి శివారులో 71,72సర్వే నంబర్ లలో 20గుంటల చొప్పున ఎకరం భూమిని రిజిస్టర్ చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ విషయంపై కల్మి కేశవులు అతని కుటుంబ సభ్యులతో చర్చించగా అనుమానం వచ్చి రెవెన్యూ రికార్డుల్లో చూడగా ఈ తతంగం అంతా బయట పడింది.కేశవులు అతని భార్య,బంధువులు చుట్టుపక్కల సన్నిహితులతో కలిసి పెద్దల సమక్షంలో అంజయ్య చేసిన మోసం గురించి తెలుపగా అసలు విషయం బయటపడింది.తిరిగి కేశవులు భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని అంజయ్యకు సూచించారు.పెద్దల మాట వినకుండా అంజయ్య మొండిగా వ్యవహరిస్తున్నారు అని గత సోమవారం ప్రజా దర్బార్ లో జిల్లా కలెక్టర్,సీఐ, ఎస్సై తహశీల్దార్ లను సంప్రదించి తమ గోడును ఫిర్యాదులో వినిపించారు.అయినా అంజయ్య వ్యవహారంలో మార్పు లేదనే విషయంపై తమ్ముడు కేశవులు జరిగిన అన్యాయంపై గ్రామ పెద్దలకు పంచాయతీ నిర్వహించారు.పెద్దల మాటవినని అంజయ్యపై గ్రామపెద్దల ఆధ్వర్యంలో తహశీల్దార్ ను సంప్రదించి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



మిడ్జిల్‌లో..

నవ తెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సీతారామ ఆలయంలో విశ్వబ్రాహ్మణ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చారు ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు ఆచారి, భాస్కరాచారి, మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలలో ప్రాథమిక ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో దశరథరాచారి మాధవాచారి, రమేష్ చారి ,లక్ష్మణ్ చారి ,అఖిల్ చారి ,చంద్రయ్య సారి ,శ్రీధర్ చారి, శివచారి, వెంకటాచారి, విష్ణు చారి ,వేనాచారి శివాచారి ,మల్లేశ్వరి కమ్మర్ శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో మంగళవారంవిశ్వకర్మ భగవానుని బాలానగర్ పురవీధుల్లో ఊరేగింపు చేశారు.ముందుగా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. బాలానగర్ వైస్ ఎంపీపీ వడ్ల వెంకటాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మాధవా చారి, అధ్యక్షులు ముఖ్య సలహాదారులు విష్ణుమూర్తి చారి, మాధవా చారి, సంకోజు చక్రంచారి, రామాచారి పాల్గొని భోజన తాంబూ లాదులను అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో మహిళల మహిళలు యువకులు ఉన్నారు.

కేఎల్ఐ కాల్వ పనులు నాణ్యతగా చేపట్టాలి

- మరుమ్మతులను వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-మిడ్జిల్

కేఎల్ఐ కాల్వ నీటిని నమ్ముకుని కల్వకుర్తి వరకు రైతులు వరి పత్తి ఏరి చనియ పంటలు వేసుకున్నారని ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు కే ఎల్ ఐ కాల్వ కోతకు గురికావడంతో పంటలు ఎండిపోతున్న ప్రభుత్వ పెద్దలు అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా నాయకులు రాజేశ్వర్ అన్నారు. మండలంలోని వాడియాల గ్రామ శివారులోని దుందుభి నది పక్కన కేఎల్ఐ కాల్వ కోతకు గురికావడంతో రైతులతో కలిసి మంగళవారం పరిశీలించారు. కేఎల్ఐ అధికారులు నాణ్యత పాటించకుండా తూతూ మంత్రంగా పనులు చేపట్టడంతో కాల్వ రెండోసారి కోతకు గురై నీటి సరఫరా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక పక్కన ప్రభుత్వం రైతు ప్రభుత్వం చెప్పుకుంటూ మరో పక్క రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కోతకు గురై 20 రోజులు గడుస్తున్న నేటికీ గండి ఎందుకు కూర్చోడంలేదని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం పాలకులు పట్టించుకోకపోవడంతోనే కాల్వపనులు నాణ్యతగా పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ మారుమతులలో నాణ్యత పాటించకుండా కాలువ తెగిపోవడానికి కారణమైన ఇరిగేషన్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేఎల్ఐ కాలువ కట్ట నిర్మించి రైతులకు నీరు అందేలా తగు చర్య తీసుకోవాలని కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల బీజేపీ అధ్యక్షులు కావలి నరేందర్, భారతీయ జనతా పార్టీ మిడ్జిల్ మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ ,అరవింద్ చంటి పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ బాలానగర్.

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై త్రివర్ణ పతాకాన్ని ఆయా శాఖల అధికారులు ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ పై ఎస్సై చిరుపాజి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంపై ఎంపీడీవో కార్యాల యం పై విజయ కుమారి,తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయం పై నిర్వాహకురాలు లలితమ్మ, వివిధ కార్యాల యాలపై ఆ శాఖ లకు అధికారులు పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలపై గ్రామ కార్యదర్శులు ఆవిష్కరించారు



టాస్క్ పిలుస్తోంది

- భవిషత్‌కు టాస్క్ బాట
- నైపుణ్యతను పెంచి ఉద్యోగాలు పంచి
- నైపుణ్యత పై దృష్టి పెట్టని గత పాలకులు
- ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంప్లాయిమెంట్ ప్రయివేట్ లో టాస్క్
- రెండు ఏండ్లలో నిరుద్యోగుల భవిష్యత్తులో మార్పు : తెలంగాణ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

మన భారతదేశం యువతకు పెట్టింది పేరు. అందులో తెలంగాణ రాష్ట్రంలో యువత అనేక ఆలోచన అభిరుచులకు వేదికగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగమే జీవిత పరమావదిగా భావించే అనేకమంది యువత ఉద్యోగం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పరిమితమైన ప్రభుత్వ ఉద్యోగాలు రాక లక్షల్లో యువత నిర్వీర్యం అవుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశం ఉన్నప్పటికీ అది నెరవేరలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి దానికి సానబెట్టి ఉపాధి వైపు మళ్ళించే ప్రక్రియ టాస్క్ చెప్పింది. తెలంగాణలో ఉన్న లక్షలాది నిరుద్యోగుల చూపు ఇప్పుడు టాస్క్ వైపు మళ్ళింది.బంగారు భవిషత్‌కు బాటలు వేసే టాస్క్ తమ జీవితాలు మారుస్తుందని పలువురు నిరుద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పరిధిలో ఉన్న పోలీస్ టీఎస్పీఎస్సీ బ్యాంకింగ్ పోస్టల్ బీఎంఎస్ఎల్ పంచాయతీరాజ్ వంటి శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లు జారీ చేస్తాయి. ఎన్ని నోటిఫికేషన్లు జారీ చేసినా అవి నిరుద్యోగులకు పరిమితంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి.మరి కోట్లలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావాలంటే టాస్క్ వంటి సంస్థలు ఇప్పుడు ప్రధాన భూమిక పోషించాల్సి ఉంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టాస్క్ పై ప్రత్యేక దృష్టి సారించింది. కార్పొరేట్ కంపెనీలు చిన్నపెద్ద పరిశ్రమలు పెద్ద హోటల్లు నిర్మాణ రంగంలో సాంకేతిక నిపుణులు. ముఖ్యంగా ఫైనాన్స్ లు విదేశాలలో ఎన్ఆర్ఐలుగా వైద్యరంగం. వంటి రంగాలలో లక్షలాదిమంది పనిచేస్తుంటారు. ప్రతి ఏటా కంపెనీలకు నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరముంటుంది. కంపెనీలకు అవసరమైన సాంకేతిక నిపుణలను గుర్తించి ఆయా సంస్థలలో ఉపాధి కల్పించే బాధ్యత టాస్క్ తీసుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ పురుష యువత కోటి మంది దాకా ఉంటారు. వీరంతా ఇంటర్ నుంచి పీజీ దాకా వివిధ సాంకేతిక విద్యను అభ్యసించిన వారు ఉన్నారు.మీరందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవడం సాధ్యమయ్యే పని కాదు.సరిగ్గా ఇదే సమయంలో వీరి యొక్క శ్రమను ఉపయోగించుకోవడంలో విఫలమైతే భారతదేశం అభివృద్ధి లో వెనుకబడుతుంది. పాల మూరు, నల్లగొండ, రంగారెడ్డితో పాటు 33 జిల్లాలలోనూ యువత ఉపాధి కోసం ఎదురు చూస్తున్న సమ యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌కు ఒక సీఓఓను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

టాస్క్: తొమ్మిదిన్నార సంవత్సరాలుగా నామమాత్రంగా పని చేసిన టాస్క్.. దీనికి ప్రత్యేక సీఓఓ కేటాయించి పనిలో పెట్టడం పట్ల యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉద్యోగం ఏదైనా అందులో ఉపాధి కల్పించే బాధ్యతను ఈ టాస్క్ తీసుకుంటుంది.ఒక కంపెనీలో 100 మంది కార్మికులు అవసరమనుకుంటే. ఏ రంగానికి ఎంతమంది అవసరమో ఆ కంపెనీ యొక్క సామర్థ్యాన్ని బట్టి టాస్క్ కార్మికులను సిద్ధం చేస్తుంది.కంపెనీలో జరిగే ఆయా పనులపై కార్మికు లకు శిక్షణ ఇస్తారు. కంపెనీలో ఉత్పత్తికి అవసరమైన నైపుణ్యమైన కార్మికు లను తయారుచేసి పంపడం ద్వారా కంపెనీ లో ఉత్పత్తి పెరగడమే గాక కార్మికు లకు ఉపాధి లభిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తిగా టాస్క్ చేపట్టడం శుభ పరిణామం. ముఖ్యం గా టాస్క్ వారు హోటల్స్ ఫైనాన్స్ నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికు లతో పాటు విదేశాలకెళ్లే ఎన్నారైలను సైతం గుర్తిస్తారు. విదేశాల వారు వచ్చి ఇక్కడ వందలాది కంపెనీలు పెట్టారు. అక్కడ కూడా కంపెనీలకు అవస రమైన కార్మికులను టాస్క్ సమ కూరుస్తుంది. ప్రభుత్వా నియంత్రణలో నడిచే టాస్క్ ప్రైవేటు కంపెనీలు సంస్థలలో పనిచేసేందుకు కార్మికులను సమకూర్చడం ద్వారా ప్రభుత్వానికి ధీటుగా పాత్రను నిర్వహిస్తుంది. ఎంప్లాయి మెంట్ కార్యాలయం ద్వారా ఇప్పుడు ఏ ఒక్కరికి జాబ్ రావడం లేదు. టాస్క్ బలోపేతం అయితే ప్రతి ఏటా లక్షల ఉద్యోగాలు వస్తాయనేది నిపుణుల చెబుతున్నారు.

స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యం పెరిగే అవకాశం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమనగల్ దగ్గర నిర్మాణం చేసే స్కిల్ యూనివర్సిటీ వల్ల ఈ ప్రాంత యువత కు లాభం చేకూరే అవకా శాలున్నాయి. ఇక్కడ విద్యా విధానంలోనే నైపుణ్యతను తీర్చి దిద్దుతారు. ఎవరు ఏ రంగంలో ఆసక్తి చూపుతున్నారో వారిని గుర్తించి ఆ రంగం వైపు వీరిని మళ్లిస్తారు . దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూసే అవకాశ ముండదు. ముఖ్యంగా విద్య పూర్తయిన తర్వాత ఉపాధి కోసం వెతు కడం అవసరం లేదు. యూని వర్సిటీలో నైపుణ్యతకు సంబం ధించిన బోధన చేయడం ద్వారా సులువుగా ప్రైవేటు ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలలో సైతం ఉపాధి లభిస్తుందన్న విషయం మనకు తెలిసిందే.

రెండు సంవత్సరాలలో యువత భవితనే మారుస్తాం



టాస్క్ పని మొదలు పడితే యువత భవితవ్యం మార్చే విధంగా చర్యలు చేపడతాం. ఎవరు ఏ రంగంలో నైపుణ్యం కలిగి ఉన్నారో వారికి ఆ రంగంలో ఉపాధి కల్పించేలా చేస్తాం. ముఖ్యంగా నైపుణ్యత లేని వారికి శిక్షణ ఇచ్చి వారిని ఉద్యోగాలకు ప్రావీణ్యత కలిగేలా చర్యలు తీసుకుంటాం. రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఒక భరోసా కల్పించడానికి నాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అవకాశాన్ని కల్పించారు. ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని యువత కు ఉపాధి కల్పించేలా అహర్నిశలు కృషి చేస్తా.

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
టాస్క్ సీఓఓ

అన్ని వర్గాలకు స్వేచ్ఛ సమాన అవకాశాలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు





మహబూబ్‌నగర్‌లో...



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలన, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆయన మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు ఇచ్చిన సందేశంలో తెలంగాణ నిజాం పాలన నుండి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన రోజు సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలుచేయడం ప్రారంభించిందని చెప్పారు. రాష్ట్ర మహిళలందరికీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామన్నారు. జిల్లాలో ఇప్పటికి దాదాపు 99.52 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. దీని ద్వారా మహిళలకు 41.13 కోట్ల రూపాయల లబ్ధిచేకూరిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అర్హులైన వారందరికి సరఫరా చేస్తున్నామని,ఇప్పటివరకూ 59,632 మంది వినియోగదారులకు 59,632 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.దీనికిగాను ప్రభుత్వం 162.70 లక్షల రూపాయలను సబ్సిడీ అందించిందని వెల్లడించారుఈ సందర్భంగా మంత్రి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతకుముందు మంత్రి ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి అమరులకు నివాళులర్పించారు.ప్రజా పాలన సంబరాలలో భాగంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జె.అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులుహాజరయ్యారు

మిడ్జిల్ : మండల కేంద్రంతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ రాజు నాయక్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో గీతాంజలి, వ్యవసాయ కార్యాలయంపై వ్యవసాయ అధికారి సిద్ధార్థ, పోలీస్ స్టేషన్ కార్యాలయం ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, పీఏసీఎస్ కార్యాలయంపై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై డాక్టర్ శివకాంత్, అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో పీఎసిఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి, ఎంపిఓ జగదీశ్వర్, ఏపీఎం రామ్ దాస్ నాయక్, ఏపీవో రాజేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ , నాయకులు రాజేశ్వర్, బాల్ రెడ్డి , జాంగిర్ ,ఉస్మాన్, తిరుపతి, నరేందర్, రవిగౌడ్, వివిధ పార్టీల నాయకులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాల ప్రాంగణంలో ఎన్సిసి క్యాడేట్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ వేదిక దగ్గరికి విచ్చేసి బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినుల సమక్షంలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపాలన దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒక పోరాట సంకేతంగా ఉన్న ఈ రోజును మనం ప్రజా పాలన దినోత్సవం గా చేసుకుంటామని తెలిపారు. ఈ సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపుకుంటున్నప్పుడు ప్రభుత్వ విధివిధానాల ద్వారా విద్యార్థుల ఉజ్వల భవితకు మార్గం సుగమం అవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ అనురాధ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జడ్చర్ల: డాక్టర్. బి.ఆర్.ఆర్ కళాశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురష్కరించుని బిఆర్ఆర్ కళాశాలలో జాతీయ పతాకావిష్కరణ ను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. ఇన్నా రెడ్డి చేశారు.అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మొదట కాశ్మీర్ ను , జునాఘడ్ ను ప్రజాభిప్రాయ సేకరణ జరిపి ఇండియన్ యూనియన్ లో విలీనం చేశారన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్నారెడ్డి, సదాశివయ్య,నరసింహరావు, రాఘవేంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకటయ్య,నర్సింలు , నంద కిషోర్,పుష్పలత , నాగలక్ష్మిలత, రజినీ ,వెంకట్ రెడ్డి , సులేమాన్, సుదీర్ , విక్రమ్ , వేణు, ఆంజనేయులు , విఠల్ విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..

జడ్చర్ల: ప్రజా పాలన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ...తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరిం చుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహచర ఎమ్మెల్యేలతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యేలు స్వాతంత్ర సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ప్రజా పాలన సంక్షేమ పథకాల 6 గ్యారంటీల సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి పాల్గొన్నారు.

నవాబ్‌పేట: మండల కేంద్రంలోనితహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ నాన్యనాయక్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద యంపీడీఓ జయరాం నాయక్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై విక్రమ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఏపీఓ జ్యోతి మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఏపీఎం జీవరత్నం కస్తూర్బి పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ మాధవి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి నరేష్ ,పీఏసీఎస్ కార్యాలయం వద్ద సీఈఓ హన్మంతు ,మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల వద్ద సంబంధించిన అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ నాయకులుపాల్గొన్నారు.



నవాబ్‌పేటలో..

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే : సీపీఐ(ఎం)



మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, తెలంగాణ ముమ్మాటికి విలీన దినోత్సవం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లబెల్లి కురుమూర్తి చంద్రకాంత్ అన్నారు. మంగళవారం క్రిస్టియన్ పల్లి లో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బొల్లె చంద్రకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట లో భాగంగా 1946 జూలై 4న మొదటి అమరవీరుడు దొడ్డి కొమరయ్య మరణంతో సాయుధ పోరాటం ప్రారంభమై 1951 సెప్టెంబర్ 17వ తేదీన ముగిసిందని. ఈ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు. కార్యక్రమంలో వెంకటమ్మ అనురాధ ,మోహనమ్మ, హీనా బేగం, నర్సింగ్ రావు, కొండమ్మ ,అనిత, తదితరులు పాల్గొన్నారు



మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్ నగర్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనమైయిందని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. మంగళవారం దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ దగ్గర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిల్లె గోపాల్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి రాజ్ కుమార్, కడియాల మోహన్, డివైఎఫ్ఐ కన్వీనర్ భాను ప్రసాద్ వివిధ ప్రజా సంఘాల నాయకులు కొత్తకోళ్ల రామాంజనేయులు,హాజీ భాయ్, తిరుపతయ్య జాంగిర్, మంగమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. మంగళ వారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ విలీన దినోత్సవం నిర్వహించారు.సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందన్నారు.ఆ పోరాట ఫలితమే 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో తెలంగాణ విలీనం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, వి.పద్మ, జిల్లా నాయకులు జి.రాజ్ కుమార్, కడియాల మోహన్, మాణిక్యరాజు, కేశవులు, భానుప్రసాద్,శ్రీను,ఆనందు, గోనెల రాములు, గౌసుబాయ్, ఆదివిష్ణు, వెంకటయ్య, రామదాసు, గోనెల రాములు, భరత్, నందు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : హన్వాడ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభ ఏ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, వేటి చాకిరి నుండి విముక్తి కోసం సాగిన మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమన్నారు. ఈ పోరాటతో సంబంధంలేని బీజేపీ నాయకులు హిందూ ముస్లిం కొట్లాటగా చిత్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు.బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ నాయకులు, టంకర రాములు,మన్నపురం రాములు, బాలయ్య, వెంకట్ రాములు, సత్యమ్మ, పద్మమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు



హన్వాడలో..



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం సెప్టెంబర్ 18, 2024 www.navatelangana.com

శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలి

• జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్ గౌడ్



నవతెలంగాణ- వీపనగండ్ల

శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జన విజ్ఞాన వేదిక మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలన కోసం చట్టం చేయాలని, శీతల పానీయాలను నిరోధించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జేవీవీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మధుగాని రవి, కార్యదర్శిగా శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా డి.నాగేష్, ఎం.శేఖర్, సహ కారదర్శిగా నరసింహ, వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కార్యదర్శులు రవి, కృష్ణ, ఉపాధ్యక్షులు రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని కతేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిపుడంపల్లి సెక్టర్ సూపర్‌వైజర్ శ్రీలత హాజరై మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికల్లో రక్తహీనత లేకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రాగులు, సజ్జలు, కొర్రలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, శారదా, మనెమ్మ, బాలేశ్వరమ్మ, శారా, సరోజ, రమాదేవి, ఆశమ్మ, సూర్యకళ, లలిత, అంజమ్మ, జయలక్ష్మి, లక్ష్మీ, సంధ్యా, గర్భిణులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి అధికారుల కృషి బేష్

• నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా అభివృద్ధికి అధికారులు బాగా కృషి చేస్తున్నారని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు మల్లు రవి అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి త్వరలో నిర్వహించబోయే దిశా సమావేశానికి ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కే.జీ.బి.విల్లో ఉన్న సమస్యలు, విద్యార్థులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఏమైనా ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు ఏమైన ఉంటే కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తాన అన్నారు. వసతి గృహ వార్డెన్లు, గురుకుల, కే.జీ.బి.వి. ప్రిన్సిపాల్‌లు అక్కడే ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందే విధంగా చూడాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దరణిలో కొన్ని కొత్త మోడ్యూల్‌లు ప్రవేశ పెట్టామని వాటి వల్ల ధరణి సమస్యల పరిష్కారం ఈమేరకు జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎవరైనా ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఆసరా పెన్షన్ కొరకు దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలని ప్రభుత్వం నుండి అనుమతి వచ్చినప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వారంలో రెండు రోజులు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జ్వరం సర్వేలు సైతం గతంలో కంటే అధికంగా నిర్వహించి ఎక్కడైనా డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు అయితే యుద్ధప్రాతిపదికన నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు రైల్వేలైన్, జాతీయ రహదారి మంజూరుతో పాటు జిల్లాను అభివృద్ధి పరిచేందుకు అత్యధికంగా నిధులు, పథకాలు అందజేయాలని ఎంపీని కోరారు. వనపర్తి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతున్నారని, జిల్లా అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డు కులాల కోఆపరెటీవ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌మెన్ ఎన్.ప్రీతం, మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, మార్కెట్ యార్డు చైర్మన్ బండారు శ్రీనివాస్, కొత్తకోట మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్‌సిఓలు తదితరులు పాల్గొన్నారు.

భూ పంపిణీ ఘనత ఎర్రజెండాదే

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
• అమరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి : జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్
• 21న హైదరాబాద్‌లో కామ్రేడ్ ఏచూరి, 22న వనపర్తిలో లక్ష్మీదేవమ్మ సంతాపసభలు



అమరులకు నివాళ్లర్పిస్తున్న జాన్‌వెస్లీ, ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-వీపనగండ్ల

పేదలకు భూములు పంచిన ఘనత ఎర్రజెండాదేనని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాట ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి జాన్ వెస్లీతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ హాజరయ్యారు. ముందుగా ఇటీవల మృతి చెందిన పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారం, లక్ష్మీదేవమ్మ చిత్రపటాలు, తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన చాకలి ఐలమ్మ, దొడ్డికొమరయ్య, కామ్రేడ్ నరసింహ చిత్రపటాలకు వారు పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పేదలకు భూములు పంచిన ఘనత సీపీఎం పార్టీకే దక్కుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీకి ఏలాంటి పాత్రలేదని కానీ వారు ఈ పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరించి చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. చరిత్రను వక్రీకరిం చేవారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటమన్నారు. ఈ పోరాటంలో ఎందరో అమరులయ్యారన్నారు. వారివల్లే పేదలకు భూములు దక్కాయన్నారు. అంతకుముందు భూస్వాములు, జగిందార్ల చేతుల్లో భూములుండేవని వాటిని పేదలకు కౌలుకిచ్చి శిస్తు వసూలు చేసేవారన్నారు. పంట లు పండక శిస్తుకట్టని వారిపై దాడులు, మహిళలపై అత్యాచారాలు చేసేవారన్నారు. వాటికి వ్యతిరేకంగా సాగిన పోరాటమే వీరతెలంగాణ సాయుధ పోరాట మన్నారు. దీన్ని బీజేపీ ప్రభుత్వం వక్రీకరించి విమోచన దినంగా జరపడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి జాతీ యస్థాయిలో లౌకిక శక్తులను కూడగట్టి ఎన్డీఏను అధికారంలోకి రాకుండా 38 ఎంపీ స్థానాలు తగ్గించడానికి ఎంతో కోసం కృషి చేశారన్నారు. ఆయన మరణం పార్టీకి, సమాజానికి తీరని లోటన్నారు. అదే విధంగా కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ ఉమ్మడి జిల్లాలో పార్టీ అభివృద్ధి, మహిళల హక్కుల కోసం, రాష్ట్రస్థాయిలో మహిళా సంఘం బలోపేతం కోసం ఎంతో కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకున్నా రు.

ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ జిల్లా మహాసభల జరుపుకొనే సమయాల్లో కామ్రేడ్ సీతారాం ఏచూరి, కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ చనిపోవడం బాధాకరమన్నారు. వారు పార్టీ, పేదల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ, 22న వనపర్తిలో కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ సంతాప సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. వీపనగండ్లలో నవంబర్ 9,10 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలు ఇక్కడ నిర్వహించడానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ఈ ప్రాంతంలో తూముకుంట, బొల్లారం గ్రామాల్లో భూ పోరాటాల్లో నిర్వహించి పేదలకు భూములు పంచడం జరిగిందన్నారు. వీపనగండ్లకు చెందిన కామ్రేడ్ నరసింహ విద్యార్థిదశ నుండి ఎస్‌ఎఫ్‌ఐలో పనిచేస్తూ, అంబలి కేంద్రాల ఏర్పాటుతో పాటు భూ పోరాటాల్లో చురుకుగా పాల్గొనే వారన్నారు. ఇది సహించని భూస్వాములు, నక్సలైట్లు కలిసి కామ్రేడ్ నరసింహను చంపేశారన్నారు. భూస్వాములు, నక్సలైట్లు జిల్లావ్యాప్తంగా సీపీఎం నాయకులపై దాడులు చేసి 150 మంది కార్యకర్తలను చంపారని గుర్తు చేశారు. అమరులైన వారి ఆశయ సాధన కోసం, వారి స్ఫూర్తితో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను ఏకం చేసి పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆటా పాటలతో అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, నాయకులు నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెద్ద కాజా సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. రాజు, మండ్లరాజు, వేణుగోపాల్, బాల్యానాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, నాయకురాలు, శాంతమ్మ మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణయ్య, ఎండి.మహబూబ్ పాష, మురళి, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య ఆశన్న ఈశ్వర్, వి, కృష్ణయ్య, బాలగౌడ్, మౌలాలి, రామచంద్రగౌడ్, రవి ప్రసాద్ ఖాజా హుస్సేన్, నిరంజన్, నాయకులు ఎం వెంకటస్వామి, రాముడు, ముత్యాలు, రామకృష్ణ, తిరుపతయ్య, రామన్ గౌడు, వెంకటేశ్వర గౌడ్, బత్తుల రాముడు, ప్రజానాట్యమండలి కళాకారులు కాకం ఆంజనేయులు, వెంకటస్వామి, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

పాన్‌గల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుల స్ఫూర్తితో ముందుకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం పాన్‌గల్ మండలం రేమద్దుల గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాలను భూస్వాముల నుంచి లాక్కొని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఘనత ఎర్రజెండాదన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పేద ప్రజలు, రైతులు, కూలీలు, కార్మికులు కర్షకులు హక్కుల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు బలైయారన్నారు. ఆ పోరాటం ఫలితంగానే 3,000 గ్రామాల్లో ఎర్ర జెండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ ఘనత వామపక్షాల దేనని గుర్తు చేశారు. బీజేపీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి చరిత్రను పక్క దోవ పట్టిస్తుందని విమర్శిం చారు. ఎర్రజెండా స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమి టీ సభ్యులు ఎం.వెంకటయ్య, జి.వెంకటయ్య, భగత్, ఎండీ. ఖాజా, కే.వెంకటయ్య, భాస్కర్, మల్లేష్, ఆంజనేయులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



వీపనగండ్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు



రేమద్దులలో మాట్లాడుతున్న ఎండి.జబ్బార్

రాచరిక పాలన నుంచి ప్రజా పాలన దిశగా : ప్రీతం

• ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ- వనపర్తి

1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమై రాచరిక పాలన నుండి ప్రజాపాలన దిశగా రూపుదిద్దుకున్నదని, అందువల్ల రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి అమరల స్థూపంవద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం ఇదే రోజున తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమైందన్నారు. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్, జునాఘడ్, కాశ్మీర్ సంస్థానాలు మాత్రం స్వతంత్రంగా ఉండేందుకు ఇష్టపడ్డాయి. కాని ఆయా సంస్థానాల్లోని ప్రజలు మాత్రం భారతదేశంలో కలవాలని ఉండేది. దీంతో దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ చాకచక్యంతో ఆయా సంస్థానాలను భారత దేశంలో కలిపారన్నారు. దీంతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. కావున ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. అనంతరం అమర వీరుల కుటుంబ సభ్యును ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో బాలభవన్, కేజీబీవీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రీతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికిరాగా ఎమ్మె ల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, నియోజకవర్గ సమన్వయకర్త, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ, వికలాంగుల విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

వనపర్తి రూరల్ : ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు జిల్లా కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ జాతీయ జెండా ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది, జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ జె.వెంకటేశ్వరరావు, సీఐలు నాగభూషణం, రాంబాబు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనా యుడు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: పురపాలక కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, తాసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మి, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల వద్ద కార్యదర్శులు, స్థానిక నాయకులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కారణశ్రీ మాట్లాడుతూ పరిశుభ్రత పాటిస్తేనే అందరూ ఆరోగ్యం గా జీవనం గడపవచ్చు అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆదిశేషు, వైస్ చైర్మ న్ కర్రె స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, గోపి బాబు, కో ఆప్షన్ సభ్యులు ఎండి ము స్తాక్, నాయకులు వెంకట్ రాములు, పురపాలక అధికారులు, సిబ్బంది, పలు వార్డుల అధికారులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైశాఖపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావాలి గోవింద్, గ్రామ పంచాయతీ అధికారి నవీన్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బున్యాధిపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానో పాధ్యాయుడు నాగశేషు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకులు మల్లేష్ యాదవ్ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు నాగశేషును సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్లు వెంకటేసాగర్, నరేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ కార్యాలయం ఏవో డాకేశ్వర్ గౌడ్ , సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ ప్రి యాంక, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాణి, ఆయా గ్రామ పంచాయతీల దగ్గర పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే ఉమ్మడి మండ లంలోని కొప్పునూరు గ్రామంలోని సింగిల్ విండో సొసైటీ కార్యాలయం వద్ద సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హేమవర్ధన్, డాక్టర్ కరుణశ్రీ, ఏఎస్ఐ చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్లు వెంకటస్వామి, పక్కిరెడ్డి, సీఈఓ నాగరాజు, సిబ్బంది మురళి, రాజశేఖర్, సుమంత్ ,రవితేజ, మాజీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

మదనపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొలు, దంత నూర్,తదితర గ్రామాలలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ అబ్రహం లింకన్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగ దనుల ఫలితంగా తెలంగాణ రాష్ట్రానికి నిజాం పాలకుల నుండి విముక్తి కలిగిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగుర వేస్తున్న ప్రీతం

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూర్: ఆత్మకూరు పట్టణంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, ఆయా కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్నారు: సీపీఐ

నవతెలంగాణ -ఆత్మకూర్

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేడు కొన్ని రాజకీయ పార్టీలు వక్రీకరిస్తున్నాయని సీపీఐ నాయకులు అన్నారు. ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సీపీఐఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఈరోజు కొన్ని రాజకీయపార్టీలు కొత్త కొత్త పేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా నాయకులు శ్రీహరి, మోషే, మండల నాయకులు నరసింహయ్య శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, నరసింహులు, బలరాం, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మూలమల్లలో సిపిఐ గ్రామ కార్యదర్శి భీమన్న ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయ కార్యదర్శి గోవర్ధన్, కురుమూర్తి, రాములు, కిష్టన్న నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, సహకార దర్శి రఘు, కే.లక్ష్మీనారాయణ, వెంకటేష్ ,కృష్ణయ్య, అంజి, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

నవతెలంగాణ -ఆత్మకూర్

అమరచింత మున్సిపాలిటీలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశ్వకర్మలైన ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కృషి చేయగా, శ్రీకాంత్ ఆచారి అమరుడయ్యారన్నారు.రాష్ట్రంలో విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల గోపాల్, ఈశ్వరయ్య, చంద్రశేఖరాచారి, వడ్ల బ్రహ్మం, వడ్ల నాగరాజు, కమ్మరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరి మృతి



నవతెలంగాణ-పెబ్బేరు

ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన ఘటన పెబ్బేరు మండలం రంగాపురం వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెందిన పెండ్లి రాముడు (60), మసీద్ శేఖర్ (58) టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వారి వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేందుకు గ్రామ సమీపంలోని విఎస్‌టి పొగాకు కంపెనీ దగ్గర జాతీయ రహదారిని క్రాస్ చేస్తుండగా హైదరాబాద్ నుండి కర్నూలు వైపు వెళ్తున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది.

ఈ ప్రమాదంలో పెండ్లి రాముడు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలైన మసీద్ శేఖర్‌ను చికిత్సకోసం హైవే అంబులెన్స్‌లో వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసు పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడంతో రంగాపూర్‌గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాలకు వివిధ పార్టీల నాయ కులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాల ఫలితమే

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాల ఫలితంగానే నిజాం ప్రభుత్వం భారత యూనియన్‌లో తెలంగాణను విలీనం చేసిందని, కావున సెప్టెంబర్ 17న జాతీయ సమైక్య దినంగా జరుపుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచే విధంగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో జమ్మి చెట్టు చౌరస్తా నుండి భారీ సంఖ్యలో నాయకులతో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి గోపాల్ పేట మండల కేంద్రానికి చేరుకొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనము తర్వాత స్వయం ప్రతిపత్తి కలిగిన హైదరాబాద్ రాష్ట్రాన్ని నెహ్రూ ప్రభుత్వం కుట్రతో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి సమైక్య రాష్ట్రం చేయడంతో ఆనాటి నుండి స్వరాష్ట్ర కాంక్ష కొరకు ప్రజలు ఉద్యమించి 1969 ప్రారంభమైన ఉద్యమం 1972వరకు పోరాటం చేసి 369 మంది అమరులైనారు. 30ఏండ్ల సమైక్య రాష్ట్ర ప్రభుత్వాలా నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతున్న తరుణంలో కె.సి.ఆర్ నాయకత్వములో ప్రజాస్వామ్యయుతంగా జరిగిన ఉద్యమం ప్రబంజనమై తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ నాయకులను సంతృప్తి పరచడానికి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం,ప్రజల మనోభా వాలను దెబ్బతీసేలా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసందన్నారు. రాజీవ్‌గాంధీ మీద అంత ప్రేమ ఉంటే 30ఏండ్లుగా గాంధీ భవన్ నందు విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని పి.సి.సి అధ్యక్షులు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, జాత్రు నాయక్, కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేర్‌లో..

పెబ్బేరు: పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మంగళవారం సుభాష్ చౌరస్తా నందు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com



స్వేచ్ఛ, సమానత్వంలో ప్రభుత్వం ముందడుగు

• మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

స్వేచ్ఛ, సమానత్వంలో ప్రభుత్వం ముందడుగు వేసిందని రాష్ట్ర సాంస్కృతిక పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని జటప్రోలు గ్రామంలో సమీకృత గురుకుల పాఠశాల(ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) భవన నిర్మాణ స్థల పరిశీలనకు మంత్రి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. సర్వేనెంబర్ 147 /1, 147/3,177లో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి విద్యార్థులకు అనుకూలంగా ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు జటప్రోలులో నెలకొల్పుతున్నట్లు విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను వసతిని అందించేందుకు ఈ పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు, ఒకే సువిశాల ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేసి పేద బిడ్డలకు నాణ్యమైన విద్య వసతి సౌకర్యం కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు. తద్వారా పోటీ తత్వం పెరుగుతుందని, కుల, మత వివక్ష తొలిగిపోతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కృష్ణ నది ఒడ్డున విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుందన్నారు. అనంతరం వారు రైతు వేదిక వద్ద అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రూ.80 కోట్లతో 4వేల మంది విద్యార్థులు చదువుకునే విధంగా ఇంటి రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మించనున్నట్లు ఆహ్లాదకరమైన వాతావరణం కృష్ణ పరిహార ప్రాంతం చరిత్ర ప్రశస్తమున్న గ్రామం కావున ఇక్కడ నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కావాల్సిన స్థల సేకరణతో పాటు అనుమతులు సదుపాయాలు జిల్లా యంత్రాంగం తరపున కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నాగరాజు, ఎమ్మార్వో జయంతి, ఎంపీడీవో దేవేందర్, ఆర్ఐ శివన్న గౌడ్, మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్, వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి గ్రామస్తులున్నారు.

గుర్తింపు రాజకీయ పార్టీలతో సమావేశం

• కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

గ్రామ పంచాయతి 2వ సాధారణ ఎన్నికలు, గ్రామ పంచాయతి ఓటర్ల జాబితా తయారు చేసి ప్రచురించుట రాజకీయ పార్టీ ప్రతినిధులతో బుధవారం మధ్యాహ్నం 3గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బాధావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్, హైదరాబాద్ వారు 2వ సాధారణ ఎన్నికల కొరకు ఓటర్ల జాబితా తయారు చేసి ప్రచురించుటకై పై సూచన ద్వారా షెడ్యూల్ విడదల చేస్తూ, జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

'విశ్వకర్మల అభివృద్ధికి అండగా ఉంటాం'

నవతెలంగాణ-కందనూలు

విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభ్యున్నతికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లలిత విజయభాస్కర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పాండు చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు ప్రతాప్ చారి, గోపిచారి, కొండోజు రవీంద్ర చారి, అశోక్ చారి, వేణు చారి, విష్ణువర్ధన్ చారి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

కొల్లాపూర్ రూరల్ : తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రత్యేకమైన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణకు సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం శోచనీయమని విచారం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణను అవమానించైనా సరే ఢిల్లీ బాస్‌లు సోనియమ్మ మెప్పు పొందాలనే ఆత్రుత సీఎం రేవంత్ రెడ్డిలో కనిపిస్తుందన్నారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం సీఎం తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని కోనేటిపురు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు 5 మంది నుకం తిరుపతయ్య, సింగోటం కృష్ణయ్య, సుంకరి బాలస్వామి, జాలం రాములు, సింగోటం అలివేల మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెంకు మంచి రోజులొచ్చాయి. ఇది ప్రజాపాలన కావున ఇందులో ఉండి సమృద్ధిగా పనులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రంగారావు, పాండురంగారెడ్డి, అల్వాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బిజినేపల్లి : పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని మండల పరిధిలోని పాలెం గ్రామంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జనంపల్లి శ్రీరాములు, మండల అధ్యక్షులు మిద్దె రాములు, మాజీ సర్పంచి గంగనమని తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ముక్తార్, సీనియర్ నాయకులు కతే ఈశ్వర్, ఎండి.నజీర్, పండ్ల పాషా, వంగ రామన్ గౌడ్, బంగారి పర్వతాలు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామికి ఘన నివాళులు

నాగర్‌కర్నూల్ రూరల్ : పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్ స్టేషన్ సమీప చౌరస్తాలో జస్టిస్ పార్టీ వ్యవ స్థాపకులు, పెరియర్ రామస్వామి నాయకర్ 145వ జయంతిని, బీఎస్పీ ఆధ్వ ర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉస్మానియా జేఏసీ నాయకులు గుడిపల్లి రవి, బహుజన మేధావుల సంఘం నాయకులు పచ్చిపాల సుబ్బ య్య, బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షు లు మధు, మడుపు నాగేష్ (మాజీ డిప్యూటీ సర్పంచ్), మొగులాల్, మల్లేష్, శ్రీను, ఆనంద్, చందు, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

తెలకపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19, 20 తేదీల్లో 68వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దోరెట్ల శ్రీనుతెలిపారు.

ప్రమాదవశాత్తు కింద పడి మహిళా మృతి

తెలకపల్లి : ప్రమాదవశాత్తు కిందపడి మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన జంపాల మాధవి(34) మంగళవారం తెల్లవారు జామున బాత్రూంకని వెళ్లి బాత్రూం ముందు ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయిందని తెలిపారని ఎస్ఐ తెలిపారు. మృతురాలు తల్లి జంపాల సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్ ఘాతంతో పెయింటర్ మృతి

నాగర్‌కర్నూల్ రూరల్ : నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన పెయింటర్ మహమ్మద్ ఖాజా(30) కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని కృష్ణయ్య అనే వ్యక్తి ఇంటి వద్ద పెయింటింగ్ పనులు చేస్తుండగా, ఇంటికి అతి సమీపంలో ఉన్న విద్యుత్తు తీగలు పొరపాటున తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, మృతి చెందిన వ్యక్తి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని తెలిపారు.

క్షయ వ్యాధి వైద్య శిబిరం



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని గోదల్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షేయ వ్యాధి అవగాహనపై వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో క్షయవ్యాధి క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం వంటి లక్షణా లు ఉన్నట్లయితే కచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల ఎవరైనా బాధపడుతున్న వారు ఉంటే వైద్య సిబ్బంది వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకొని తగిన విధంగా మందులు వాడినట్లయితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గుతుందన్నారు. వైద్య శిబిరం సందర్భంగా గ్రామానికి చెందిన 26 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. క్షయ వ్యాధి పరీక్షల అనంతరం ఫలితాలు చూసి అవసరమైన వారికి మందులను అందజేశారు. వైద్య శిబిరంలో ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూపర్వైజర్లు వెంకటమ్మ, ఉమా, ఎల్టి రెడ్యా, ఏఎస్ఎం రత్నాబాయి, హెల్త్ అసిస్టెంట్ సోమాని, శత్రు, లక్పతి, శ్రీశైలం, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



కందనూలు..

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం సముదాయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ భవన్‌లో జెండా ఎగురవేసి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ మండల శాఖ అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కోశాధికారి వెంకట శెట్టి, సభ్యులు వెంకటరెడ్డి, సీనియర్ సిటిజ న్స్ జిల్లా సంఘం అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య, బాలస్వామి రావు, వేణుగోపాల్, పాపిరెడ్డి, పాండు రంగయ్య, సుధాకర్ రెడ్డి, వీరేశ లింగం పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల నాగర్‌కర్నూల్ తాలూకా భవనంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తాలూకా యూనిట్ కార్యదర్శి మల్లిపెద్ది సురేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి షర్ఫుద్దీన్, యాదగిరి, స్కైలాబ్, రామకృష్ణ పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ రూరల్..

నాగర్‌కర్నూల్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

తెలకపల్లి : ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషలో, పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ సచివాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో సంబంధిత అధికారులు, ఉద్యోగులు, నిర్వాహకులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఆదేవిధంగా స్వచ్ఛత ఈ సేవ-2024లో భాగంగా అన్ని గ్రామాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు, కరస్పాండెంట్, చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ వైసీపీలు, మాజీ సర్పంచులు మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తెలకపల్లి..



తిమ్మాజిపేట..

వంగూరు : ఎంతోమంది మహనీయుల పోరాటాల త్యాగఫలమే తెలంగాణ ఏర్పడిందని తహసీల్దార్ మురళీమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు 27 గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిఈ చిన్నయ్య, ఎంపీడీవో విజయభాస్కర్, డిటి వెంకటరమణ, ఏపీఎం చంద్రయ్య, ఏపీవో శివశంకర్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు నర్మదా జనార్దన్ ఉన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, సింగిల్ విండో కార్యాలయం, పశువైద్య కార్యాలయం, మద్యం గోదాం, వివిధ గ్రామాలలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణయ్య, మద్యం గోదాం ఇంచార్జ్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ వాసేఫ్, ఎంపీఓ రాములు నాయక్, ఎక్సైజ్ ఎస్ఐ బాలేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షులు రాందేవ్ రెడ్డి, మద్యం గోదాం సూపర్వైజర్లు శివకుమార్, మధు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వంగూరు..

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జెకె మోహన్, సింగిల్ విండో కార్యాలయంలో సింగల్ మెంట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగేంద్రం, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సతీష్, అలాగే ప్రభుత్వ కళాశాల పాఠశాలల్లో, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్ నాయక్, ఎంపీడీవో కార్యాలయంలోని చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి..

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న 'బీజేపీ'

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



బల్మూరు..

నవతెలంగాణ-బల్మూరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని వక్రీకరించి ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ విధానాలను, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. మంగళవారం బల్మూరులో ఎండి.లాల్ మహమ్మద్ అధ్యక్షతన సీపీఐ(ఎం) గ్రామ మహాసభ నిర్వహించారు. మహాసభకు ముందు పార్టీ జెండాను సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఆంజనేయులు ఆవిష్కరించారు. ముందుగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాడారన్నారు. నవంబర్ 24, 25 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలు అచ్చంపేట పట్టణంలో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్, మండల కార్యదర్శి శంకర్‌నాయక్, మండల నాయకులు ఆంజనేయులు, బాలయ్య, మధు, జహంగీర్, బాబర్, వెంకటయ్య, రజియా బేగం, బాబి బేగం, సల్మా బేగం, అరుణ, మాసయ్య పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) నాయకులు గోపాసు లక్ష్మణ్, విజయ, నందిపేట భాస్కర్, జగదీష్, రజక సంఘం నాయకులు బక్కయ్య, నడిపయ్య, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కందనూలు : సెప్టెంబర్ 17కు వారసులు కమ్యూనిస్టులేనని, ఆ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ హిందూ-ముస్లిం కొట్లాటలుగా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని ఆ ప్రయత్నాలను ఎండగడతామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.అబ్దుల్లా ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వీర తెలంగాణ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సీపీఐ(ఎం) జెండాను ఆయన ఎగరవేశారు. కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ యాదయ్య, సీనియర్ నాయకులు మోహన్, మండల కార్యదర్శి అశోక్, పొదిల రామయ్య, మధు, సత్యనారాయణ, నరసింహ, వెంకటేష్, మల్లేష్, కురుమయ్య, శివరాం, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లి..

వంగూరు : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టు వీరుల ప్రాణాలు అర్పించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, శివరాములు అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట సభ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో లక్ష్మయ్య, పరుశరాములు, శ్రీను, రవీందర్, శ్రీను, పరమేశు, భీమరాజ్, జగన్, ద్వీప కుమార్, సత్యనారాయణ, మల్లేష్, శంకరయ్య, బాలయ్య పర్వతాలు, రామస్వామి, వెంకటయ్య, కేశవులున్నారు.

కొల్లాపూర్ : సెప్టెంబర్ 17కు వారసులు కమ్యూనిస్టులేనని, ఆ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ హిందూ -ముస్లిం కొట్లాటలుగా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని ఆ ప్రయత్నాలను ఎండగడతామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.సలీం, జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, బాలునాయక్, తారాసింగ్, సత్తిరెడ్డి, వెంకటస్వామి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : 4వేల మంది అమరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మంచాల ఆంజనేయులు అన్నారు. మండలం చెర్ల ఇటిక్యాల గ్రామంలో సాయుధ రైతన్న పోరాటం వారోత్సవాల భాగంగా మంగళవారం జెండావిష్కరణ చేసి, అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అంతటి కాశన్న, శాఖ కార్యదర్శి కృష్ణయ్య, రవికుమార్, రవికృష్ణ, చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.



కందనూలు..

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నుంచి సీపీఐ(ఎం) నాయకులు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరవీరులకు నివాళు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి దశరథం బైక్ జాతాను జెండా ఊపి ప్రారంభించాడు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెబ్బేటి శంకర్, సతీష్, పెబ్బేటి ఈశ్వర్, నాగేంద్రం ఉన్నారు. అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్ నరసింహ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల యేసయ్య, విజయుడు, తన్నీరు నరసింహ, నాయకులు లక్ష్మయ్య, సాయిలు, ప్రకాష్, కురుమయ్య, కృష్ణ, చంద్రశేఖర్, సామయ్య, అంజి, లక్ష్మీపతి, ప్రజానాట్య మండలి కళాకారులు పాల్గొన్నారు.

అచ్చంపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పట్టణంలో సీతారాం ఏచూరి ఫ్లెక్సీ ముందు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్ బైక్ జాతాను జెండా ఊపి ప్రారంభించారు. లక్ష్మాపూర్ గ్రామంలో సవుట కాశన్న, చెంచు పలుగు తండాలో తౌరియా నాయక్ వీరి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, ఉప్పునుందల మండల కార్యదర్శి చింత నాగరాజు, నాయకులు బి.రాములు, శివకుమార్, ఏ.నిర్మల, మహేష్, వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి..



తాడూరు..



వంగూరు..



కొల్లాపూర్..



అచ్చంపేట..

నూతన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ రామకృష్ణయ్యను మండల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లు మర్యాద పూర్వకంగా కలసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.జంపాల్, ఉపాధ్యక్షులు ఎస్.కృష్ణారెడ్డి, డీలర్లు వెంకటస్వామి, రామకృష్ణ, ప్రకాష్, యాదయ్య, మంజుల, సుశీల హేమ్లి, కమల తదితరులు వున్నారు.

గేమ్య నాయక్ తండా నూతన శాఖ కార్యదర్శిగా బాలు నాయక్

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం, గేమ్యా నాయక్ తాండ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ, జిల్లా నాయకులు తార సింగ్ సమక్షంలో సభ్యులు గ్రామ శాఖని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గేమ్య నాయక్ తండా నూతన శాఖ కార్యదర్శి బాలునాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తామని, ఫారెస్ట్ భూముల పట్టాల సాధన కోసం, సాగునీరు, తాగునీరు విషయాలలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) విస్తరణకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, నరేష్, అంజి, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల రక్షణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలి : బీఎస్ఎఫ్

నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల రక్షణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబా, బీఎస్పీ మండల అధ్యక్షులు రాంచందర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర బీఎస్ఎఫ్, బీఎస్పీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల మేడాన్స్ స్కూల్‌ను సందర్శించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ కరువైందని ఎద్దేవా చేశారు. విద్యార్థినీ ఇష్టం వచ్చినట్లు కొట్టిన టీచర్ పై కేసు నమోదు చేయాలని కోరారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ బీఎస్పీ ఉపాధ్యక్షులు పరుశరామ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, బిజినపల్లి మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, తిమ్మాజీపేట్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు రాములు, శ్రీను, మల్లేష్, మొఘులాల్, బాలు, చంద్ర శేఖర్, చందు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన గాలయ్య(50) అనే వ్యక్తి గుండె పోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రోడ్డుమీద ఇంటికి వెళ్తున్న సమయంలో కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు గాలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుడికి భార్య పెంటమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మాజీ మంత్రిని పరామర్శించిన ప్రముఖులు..

నవతెలంగాణ - ఊరుకొండ

మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. లక్ష్మారెడ్డి సతీమణి మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖులు, ఊరుకొండ ప్రెస్ క్లబ్ సభ్యులు, మెట్రో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి.వెంకటేష్ మంగళవారం వారిని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దీప గోపాల్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బిక్కిరి రాజశేఖర్ రెడ్డి, ఊరుకొండ మాజీ ఎంపీటీసీ నిర్మలమ్మ కృష్ణారెడ్డి, ఊరుకొండ ప్రెస్ క్లబ్ సభ్యులు జి.వరప్రసాద్, డి.రాజేందర్, రాజిరెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

'కులగణనైనా చేపట్టండి.. కుర్చీలైన దిగండి'

నవతెలంగాణ-కందనూలు

ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో సమగ్రకుల గణన చేపట్టి, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని, రిజర్వేషన్లను పెంచకుండా బీసీలను విస్మరిస్తే తగిన బుద్ధి చెప్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కులాల లెక్కలు తేల్చాలని బీసీ సమాజమంతా కోరుకుంటే, ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వాలు, పాలకులు ఆలోచించడం ఏమిటని మండిపడ్డారు. బీసీ కులాల లెక్కలన్నా తీయాలి. లేదా కుర్చీలన్న ఖాళీ చెయ్యండన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే జనగణలో కులగణన చేపట్టాలన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచి మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు. సామాజిక రిజర్వేషన్ల పరిమితి పెంచాలన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ బీసీలపై దృష్టి సారించాలన్నారు. ఎస్సీ వర్గీకరణలాగే, బీసీలకు కులగణన కేంద్రంలో మంత్రిత్వ శాఖ, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, ప్రధాని నరేంద్ర మోడీ బీసీ బిడ్డగా బీసీల ఆంక్షలు నెరవేర్చాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ చేసి కులగణను చేపట్టి 42శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

రోజు రోజుకు రెచ్చిపోతున్న దొంగలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



పెంట్లవెల్లి గ్రామంలో ఎండి.శంషాద్దీన్ శుక్రవారం బంధుమిత్రుల కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర వెళ్లడంతో దొంగలు ఇంట్లోకి దూరి దొంగతనానికి పాల్పడ్డారు. మంగళవారం తిరిగి తమ ఇంటికి చేరుకున్న శంషాద్దీన్ ఇంట్లో దొంగతనం జరిగినట్ల గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ బుర్ర శ్రీనివాస్ కుటుంబ సభ్యుల వివరాలు తీసుకోగా 30 తులాల బంగారు, రెండు కేజీల వెండి దొంగలించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దొంగతనం చాలా చాకచక్యంగా చేశారన్నారు. ఏదేమైనా ఏదో ఒక చిన్న పొరపాటు చేసి ఉంటారని త్వరలోనే దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకొని చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరణ ప్రకారం వారు బంగారం తాకట్టు వ్యాపారం చేస్తూ ఉంటారని తెలిపారు. ఇందువలన మండల కేంద్రంలోని వ్యాపారస్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అప్పుడు ఈ దొంగతనాలను కొంతస్థాయిలో నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో పీఐ మహేష్, కొల్లాపూర్ ఎస్సై రిషికేష్, స్థానిక ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యవంత జీవితం

• పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ పార్వతి

నవతెలంగాణ - బల్మూరు



అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులు పోషక ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని పోషణ అభియాన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పార్వతి అన్నారు. మండళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలు ఒకటి, రెండు కేంద్రాలలో పోషణ మాస ఉత్సవంలో భాగంగా పోషకాహార విలువలపై కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ.. మన చుట్టూ పరిసరాలలో ఆకుకూరలు, కాయగూరలు ప్రతిరోజు వాడాలన్నారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో మరువక తినాలని అప్పుడే ఆరోగ్యం బాగుంటుందన్నారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టిక ఆహారం పట్ల అవగాహన కలిగించేందుకు ప్రత్యేకంగా ఈ మాసంలో నెల రోజుల పాటు అంగన్వాడీ కేంద్రాలలో ప్రత్యేక మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు చెప్పే పౌష్టికాహార విషయాలను పాటించి ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. మహిళలు, తల్లులు, పిల్లలు కచ్చితంగా పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రయత్నించాలని ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయప్రద, సునిత, అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.



సాయుధ పోరాట ఫలితమే..

తెలంగాణ విలీనం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పణ తో తెలంగాణ విలీనమైందని, ఆ పోరాట పలితంగానే పేదల చేతుల్లోకి భూములు వచ్చాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్‌లు అన్నారు. మంగళవారం నారా యణ పేట జిల్లా దామరగిద్ద మండలకేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో తెలం గాణ వారోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, షేక్ బందగి, షోయ బుల్లాఖాన్, రావి నారాయణరెడ్డి, చాకలి ఐలమ్మ వంటి ఎందరో వీరులు పోరా టంలో పాల్గొని తమ జీవితాలను తెలంగాణ కోసం ధారపోశారని అన్నారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారిందని దున్నేవాడికే భూమి దక్కాలని నినదించారని అన్నారు. నిజాం రాచరిక నిరంకుశ పాలన మీద తిరుగుబాటుగా మారి పెత్తందారులకు వ్యతిరేకంగా ఊర్లకు ఉర్లే ఏకమై ప్రజలు సంఘటితంగా పోరాడారని అన్నారు. 4 వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారని, పది లక్షల ఎకరాల భూమిని రైతాంగానికి పంపిణీ చేశారని అన్నారు. దొరల కబంధ హస్తాల్లో బంది అయిన భూమిని విముక్తి చేయడంతోపాటు జమీందారీ దోపిడీకి అణచివేతకు వ్యతిరేకంగా సాగిన ఈ రైతాంగ పోరాటంలో కుల మత పట్టిం పులు కొట్టుకపోయి వివక్ష అంటరానితనం అంతమైందని అన్నారు. ప్రపంచ చరిత్రలో 5 సంవత్సరాల పాటు సాగిన సుదీర్ఘ మహోన్నత పోరాటంపై బీజేపీ వంటి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం తగదని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. రైతాంగ పోరాట దాటికి తట్టుకోలేక నిజాం రాజు చేతులెత్తేసిన సమయంలో పటేల్ సైన్యాలు రంగంలోకి దిగి సాయుధ పోరాటాన్ని అణిచి వేశారని అన్నారు. ఈ పోరాటంలో 4 వేల మంది అమరత్వం పొందగ వేలాది మంది కమ్యూనిస్టులు తమ జీవితాలను త్యాగం చేసారని ఇది ముమ్మాటికి తెలంగాణ విలీన దినమే గాని విమోచన, విద్రోహ దినం కానే కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జోషి, శివకుమార్, లాలప్ప, అరుణ్, హన్మంతు, సాయిలు, సాధు, భీంషన్, నర్సిములు, అంజప్ప పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ - మరికల్

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో యువక మండలి ఆవరణలో మంగళవారం జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ మాత, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు ప్రమాణాలు వేసి జాతీయ తాకాన్ని ఆవిష్కరించారు. యువకమండలి అధ్యక్షులు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కె రాఘవేందర్ మాట్లాడుతూ నిజాం కబంధ హస్తాల నుంచి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన, విలీన దినంగా పాటిస్తారన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ విశిష్టత తెలియజేస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ , భరత మాత చిత్రపటాలకు పూజ చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షులు పీ. రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కే. రాఘవేంద్ర, కార్యవర్గం, యువకులు, పట్టణ అధ్యక్షులు హరీష్, రామకృష్ణారెడ్డి, అడవిని రామకృష్ణ, ఎల్ రాములు, ఎం వేణు, నితిన్, అఖిల పక్ష నాయకులుతదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వినతమ్మ



నవతెలంగాణ - మరికల్

నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో భాగంగా మరికల్ మండల కేంద్రానికి చెందిన, మరికల్ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జి. వినితమ్మను మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నుకోబడిన శుభ సందర్భంగా మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెలగుంది వీర న్న, కాంగ్రెస్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు గొల్ల రాజు,మండల నాయ కులు ఎల్ రాములు, పోలేమోని రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు హరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుపచెన్నయ్య, అంజి రెడ్డి, జంగిడి రాజు, రాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ - మరికల్

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు జీహెచ్‌ఎం నాగరత్నమ్మ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రం నుంచి 34వ సబ్ జూనియర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సెలక్షన్స్ మక్తల్ మండలం జెడ్పీహెచ్‌ఎస్ కర్ని లో తేదీ 13 సెప్టెంబర్ 2024 నుంచి 15 సెప్టెంబర్ 2024 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్లో జరిగిన అండర్ 14 ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జట్టు జెడ్పీహెచ్‌ఎస్ మరికల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు డీ.సుశాంత్. స్వప్న పాల్గొన్నారు. బాలురజట్టు నల్గొండ కరీంనగర్ నిజాంబాద్ గెలుపొందారు. బాలికల జట్టు నిజామాబాద్ మెదక్ కరీంనగర్ జట్లపై గెలుపొంది మూడవ స్థానం సాధించారని జెడ్‌పీహెచ్ ఎస్ మరికల్ పాఠశాల పీడీ వెంకటేష్ , జీహెచ్‌ఎం నాగరత్నమ్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం నాగరత్నమ్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాఠశాల విద్యా ర్థులు సాధించిన విజయానికి గ్రామ పెద్దలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి పోటీల్లో పాల్గొని మరకల్ పేరును వినిపించేలా చేయాలని కోరారు.

ఘనంగా పెరియార్ రామస్వామి జయంతి

మక్తల్ : అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో పెరియార్ ఏవి రామస్వామి 146వ జయంతి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పోలప్ప, ఉపాధ్యక్షులు బండారిలి లివెంకటేష్,కార్యవర్గ సభ్యులు కర్రెమంజనేయులు, క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్ టీవీవీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నారాయణ, బుడగ జం గాల నాయకులు రాసురు భీమేష్, ఉప్పర్ పల్లి అంబేద్కర్ యువజన సం ఘం అధ్యక్షులు బాలకృష్ణ,ముడుమాల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షులు తిమ్మప్ప,పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ సంధ్యక్క, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె మంజయ్య జుట్ల అంజప్ప,లింగప్ప, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సురేష్ బ్యాగరి,పోర్ల నర్సింలు, ఉట్కూరు రవి,పోర్ల నరేందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బంగారి రఘు, జుట్ల రమేష్, గొల్లపల్లి నాగేష్ కరెం ప్రవీణ్ కుమార్,జుట్ల సాయి, తిమ్మరాజ్, డీజీ దత్తు, జగ్గలి అంజప్ప మేస్త్రి, ఈశ్వరయ్య గొల్లపల్లి, వెంకటగిరి శ్రీకాంత్, కర్రెమ్ శ్రీకాంత్, పాటి సందీప్, జుట్ల తరుణ్, గుడిగండ్ల రాజు పాల్గొన్నారు.



ఎస్సీకుల గణన చేసిన తర్వాతే..

వర్గీకరణ చేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - మరికల్

ఎస్సీ కుల గణన చేసిన తర్వాత, వర్గీకరణ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించాలని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు బైరి వెంకటేష్ ఆదేశాల మేరకు.. మాదాసి కురువ, మదారి కురువ సంఘం నాయకులు , ఎస్సీ 57 ఉపకులాలు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు హెూలియ దాసరి రామచంద్రయ్య, జనరల్ సెక్రెటరీ మాల దాసరి నాగరాజు, గౌరవా ధ్య క్షులు మాదాసి కురువ ఆశప్ప , రాష్ట్ర నాయకులు బండారి మల్లేష్, దేవ రింట 'కాటెప్ప,ఉచ్చుల గోవర్ధన్, కస్ప వెంకటేష్ ,దండు లక్ష్మయ్య, నారాయణపేట హుస్సేనప్ప, జెసిపి ఒగ్గురాజు, పేట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ - నారాయణపేట

జాతీయ జెండా ఆవిష్కరణ..

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాము ఖ్యతను వివ రిస్తూ ప్రజనుద్దేశించి ప్రసం గించారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పి యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, అదనపు ఎస్పి రియాజ్ హూల్ హక్, ఆర్డిఓ మధు మోహన్, డీఎస్పీ ఎన్ లింగయ్య, ఏవో జయసుధ, మున్సిపల్ చైర్ పర్సన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రధాన కార్యాలయంలో..

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాల యంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశంలో అందరికి ఆగస్ట15 1947సం లో స్వాతంత్ర్యం వస్తే నిజాం ప్రాంతంగా పిలువబడుతున్న హైద రాబాద్ ప్రాంతానికి స్వాతంత్ర్య సమరయోధులు పోరాటంతో సైనిక చర్యను జరిపి 1948 సెప్టెంబర్17 న భారత యూనియన్‌లో కలిపి ప్రాంతానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యంను కల్పించారని అన్నారు. ఆ క్రమం లో దేశం లో అన్ని సంస్థ నాలు భారత యూనియన్ లో కలిసినప్పటికి నిజాంరాజు కలవడానికి ఇష్టం లేకపోవడం, అప్పట్లో ఖాసీం రజ్వి ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపా లనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి వారు పోరాటాలు సాగించారని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్‌లో కలపడం జరిగిందని అన్నారు. ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ప్రజలకు, పోలీ సు అధికారులు, సిబ్బంది అందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, ఎస్పి సీఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, ఆర్మ్డు రిజర్వ్ పోలీసులు, మొదలగువారు పాల్గొన్నారు.

ప్రజా పాలన దినోత్సవంలో ఎమ్మెల్యే..

ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివిధ కార్యాలయాల్లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో, సివిఆర్ భవన్లో నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్‌తో కలసి పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి , ఉపాధ్యాయ బృందం విజయ, మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, శ్రీదేవి, మంగళ, ప్రతాప్, నరసింహ, మాణిక్యప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన ఊట్కూర్ తో పాటు మండలంలోని 23 గ్రామపంచాయతీలలో అధికారులు గ్రామప్రత్యేక అధికారులు పంచాయత్ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు , గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్స్ ,ఆశావర్కర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలు

మండలంలోని గ్రామాలలో స్వచ్ఛత హి సేవ పక్షోత్స వాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో గ్రామ పెద్దలు అధికారులు ఈ జీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,అంగన్వాడీ టీచర్ , ఆశా వర్కర్స్ మొక్కలు నాటారు.

నవతెలంగాణ - మరికల్

ప్రజా పాలన దినోత్సవ పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరి ంచారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ మమ్మద్ జమీల్ , ఎంపీడీవో కొండన్న సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, జూనియర్ అసిస్టెంట్ చక్రధర్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, ము రళి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



ఊట్కూర్‌లో..

నిమజ్జనానికి తరలిన గణనాథులు

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో ఈనెల 7వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా వివిధ వార్డులలో భక్తులు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా వినాయకులను మండపాలలో, మందిరాలలో ప్రతి ష్ఠించారు. వినాయకునికి ప్రతిరోజు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంగళవారం పట్టణ శివారులో గల కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర నిమజ్జనోత్సవానికి వినాయకులను తరలిస్తున్నారు. జై జై గణేశా అంటూ ప్రజలు, భక్తులు గణేష్ ఉత్స వాలను తిలకించటానికి పట్టణవాసులు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిమజ్జనం ఉత్సవ కార్యక్రమానికి తిలకించడానికి వచ్చిన పట్టణ ప్రజలకు చుట్టుపక్కల గ్రామ వాసు లకు శివాజీ నగర్ మోచి సంఘం ఆధ్వర్యంలో, సెం టర్ చౌక్లో మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి ఆదేశాను సారం బీఆర్ఎస్ నాయకులు అన్నదాన కార్య క్ర మాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి తరలిస్తున్న సమయంలో యువకులు వినాయకుని ముందర నృత్యాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

శోభయాత్ర, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ..



నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ పో లీస్ బందోబస్తును పర్యవేక్షించారు. జిల్లా కేంద్రం లోని మెయిన్ చౌక్ నుంచి సరఫ్ బజార్, శివాజీ నగర్, బహార్ పేట్, పల్లా హనుమాన్ దేవాలయం వరకు పెట్రోలింగ్ చేస్తూ భద్రత ఏర్పాట్లను పరిశీ లించి బందోస్తుకు సంబంధించి పోలీస్ అధికా రులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలని ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది సంయమానం పాటించాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సజా వుగా జరిగేటట్లు చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ ఎన్.లింగయ్య, డీసీఆర్బి డీఎస్పీ మహేష్, ఎస్పీ సీఐ రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చెరువు దగ్గర అప్రమత్తంగా ఉండాలి..

కొండ రెడ్డి పల్లి చెరువు దగ్గర గణేష్ విగ్రహాలు నిమజ్జనం సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ చెరువు దగ్గర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలి ంచారు. గణేష్ నిమజ్జన సమయంలో , గణేష్ విగ్రహాలు క్రేన్ నుంచి చెరువులోకి వేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలీసు, మున్సిపాలిటీ, ఫైర్ పోలీసులకు తెలిపారు.నిమజ్జనం పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉం టూ జాగ్రత్తలు పాటించాలని, చెరువులోకి ప్రజ లు, యువకులు, పిల్లలు, వృద్ధులు ఎవ్వరూ వెళ్ల కుం డా చూడాలని, సెల్ఫీలు ఫోటోలు తీసు కోవడానికి వెళ్లరాదని, వాహనాలు తిరిగే సమ యం లో పిల్లల్ని జాగ్రత్తగా గమనించాలని అన్నారు.డీఎస్పీ ఎన్. లింగయ్య, ఎస్పీసీఐ రామ్‌లాల్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో.. స్వచ్ఛత హి సేవ



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో స్వచ్ఛత హి సేవ 2024లో భాగంగా మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కవిత మాట్లాడుతూ పారిశుద్ధ్య నివారణ, ప్లాస్టిక్ నివారణ, చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకూడదని పారిశుద్ధ్య కార్యక్రమానికి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు మహిళలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంకి స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, మాజీ ఉప సర్పంచ్ పాపిరెడ్డి, జనార్ధన్, దూల శీను, కావలి రమేష్, తిరుపతమ్మ, అరుణ, రాము, నాగరాజు, చిన్న రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



నవ తెలంగాణ - నారాయణపేట

గణేష్ నిమర్జన ఉత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకి రాజేందర్ రెడ్డి ఆదేశాలమేరకు.. మంగళవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా సెంటర్ చౌక్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తా నని మాజీ శాసనసభ్యులు ఎస్ఆర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్ట ణాధ్యక్షుడు విజయ్ సాగర్, కోట్ల రాజా వర్ధన్ రెడ్డి, కన్నా జగదీష్, ప్రతాప్ రెడ్డి, రామ్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. శివాజీ నగర్ లో ప్రతి సంవ త్సరం మాదిరిగా ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో నందు నమాజీ, సైదప్ప, ఏలేరి సత్యనారాయణ, పవాడి, మోచి యువ నాయకులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ..



నవతెలంగాణ - నారాయణపేట

శక్తి పీఠం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న పట్టణ ప్రజలకు, భక్తులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు భక్తులకు జిల్లా కేంద్రంలో మంగళవారం పూజ శ్రీ శాంతన పురోహిత్ దాదాపు 12 వేల అన్న ప్రసాద పాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి పాల్గొన్నారు. గణేష్ నిమజ్జన సందర్భంగా జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్ నుంచి శక్తి పీఠం వరకు నిమజ్జనమును వీక్షించటానికి విచ్చేసిన ప్రజలు విచ్చలవిడిగా చెత్తచెదారం పడవేయడంతో స్వచ్ఛతను కాపాడు కోవాల్సిన బాధ్యత మనదేననే విషయాన్ని సమాజానికి తెలియ జెప్పుటకు స్వయంగా శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ స్వామి శాంతానంద పురోహిత్ తో పాటు అట్టి చెత్తను శక్తి పీఠం సభ్యులు,భక్తబృందం స్వచ్ఛత కార్యక్రమంలో పాల్పంచుకొని శుభ్రపరిచారు.

హిందూ, ముస్లింలు ఐక్యంగా సాగించిన సమరమే..

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

- సీపీఐఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ

నవ తెలంగాణ - నారాయణపేట

హిందూ, ముస్లింలు ఐక్యంగా సాగించిన సమరమే తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటం అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ,జిల్లా కార్యదర్శి బీ.రాము అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సును నిర్వహించారు. సభకు అధ్యక్షత డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ వహించగా, ముఖ్య వక్తగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, జిల్లా కార్యదర్శి బీ.రాము హాజరై మాట్లాడుతూ .సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా పాటిస్తూ భూ స్వామ్య, రాచరిక, బానిసత్వం పై తిరగబడి, భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. ప్రజల చేతుల్లోకి వచ్చిన భూములను జమీందారులకు తిరిగి అప్పగించారు.



అందుకే సెప్టెంబర్ 17 పోరాటాన్ని బూర్జువ పాలక వర్గం ఆనచడానికి ఎంచుకున్న రోజు. ప్రజా విముక్తి పోరాటానికి విద్రోహం జరిగినా రోజు అని అన్నారు. తెలం గాణ వ్యాప్తంగా 1948 సెప్టెంబర్ 17 కమ్యూ నిస్టుల నాయకత్వాన జరిగిన ప్రజాతంత్ర విప్లవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకురాలు జయలక్ష్మి, మండల కార్యదర్శి బీ, నర్సింహులు, డివిజన్ నాయకులు చెన్నారెడ్డి, కొండ నర్సిములు,వెంకట్రాములు, హాజి మలాంగ్, ఎ.నర్సిములు,నారాయణ, బాలకృష్ణ, ప్ర తాప్, సాయికుమార్, అంజి, రామాంజనేయులు, సా యిలు, లాలుప్రసాద్, ఎస్ నర్సిములు, రఫీక్, అబ్దుల్ రెహమాన్, సునీత, మంజుల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ సర్కార్ చర్యలకు నిరసనగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు..అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రం లోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అధ్యక్షతన తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆస్తిత్వంతో పెట్టుకుంటే రాజకీయ సమాధి కాంగ్రెస్‌కి తప్పదన్నారు. తక్షణమే తెలంగాణ తల్లి స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తరలించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలన్నారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి కోసం ఏర్పాటు చేసిన స్థలంలోనే తెలంగాణ తల్లి విగ్రహంను ఏర్పాటు చేయాలన్నారు. ఢిల్లీ బాసుల మెప్పుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల అస్తిత్వాన్ని అగౌరపరచడం సిగ్గుచేటన్నారు. తక్షణమే తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పి వేరేచోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త రమేష్ బాబు, బీఆర్ఎస్ నాయకులు దేవరాజు, ఠాగూర్ తిమ్మప్ప, కిష్టాపురం ఉరు కుందు,బుడగజంగంకృష్ణ, రాజు, వీరేష్ ప్రకాష్, చిన్న రాజు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం..

తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనీ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంతో పాటు తెలంగాణలో ఎంతోమంది మేధావుల విగ్రహాలు పెట్టకుండా రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అతికూరి రెహమాన్, మద్దెలబండ శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, తిరుమలేష్, బీచుపల్లి, రంగు మద్దిలేటి, ఆటో ముక్బాల్, ముని, చాకలి నరసింహులు, సప్లయర్ ఆనందు, శీను శ్రీరాములు, శ్రీనివాసులు, మల్దకల్,కొత్తపల్లి అంజి, అనిల్, అహ్మద్, కుమార్, కామేష్, గంగాధర్, పాసి, భాస్కర్, శ్రీరామ్, శివ, అనిల్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా నిర్వహించాలి : సీపీఐ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయం గద్వాలలో గోపాల్ రావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు, నడిగడ్డ ఉద్యమ నాయకులు నాగర్ దొడ్డివెంకట్రాములు, అతికూర్ రహిమాన్, రైతంగా సమితి నాయకులు గోపాల్ యాదవ్ లెక్చరర్ పరేష్ బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు రెండు నిమిషాలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సభ్యులు అశన్న , కాశీం,ప్రవీణ్, రైల్వే పాషా, రైతు సంఘం నాయకులు హమాలీ, ట్రాన్స్‌ఫర్ట్ కార్మికులు మస్తాన్,ధర్మన్నతిమ్మప్ప, వెంకటేశ్ ,ప్రభుదాసు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



నవతెలంగాణ - మల్దకల్

గద్వాల జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రజాకార్ల పాలన విముక్తి కోసం ప్రజలు ,మహిళలు ,కార్మికులు, కర్షకులు, అందరూ వీరోచితంగా పోరాడారన్నారు. 1948 సెప్టెంబర్ 17 వతేదీ విమోచన దినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారికంగా జరుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కు మార్ ఎక్బోటే, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్, కౌన్సిలర్ రజక జయశ్రీ ,జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలా క్రిష్ణ, తిరుమల్ ,బీజేపీ సీనియర్ నాయకులు రజక నర సింహ, అనిల్, కోట్లవిరేష్, డబ్బిలేటి నరసింహ, రమేష్,నరసింహులు ఉన్నారు.

పంచాయతీ సెక్రెటరీ సస్పెండ్

తెలంగాణ - జోగులాంబ గద్వాల / అయిజ

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రవీందర్‌రెడ్డి విధుల నిర్వహణలో అలసత్వం వహించినందుకు సస్పెండ్ చేసినట్టు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

బాధితులకు నష్టపరిహారం అందించాలి

- దళిత సంఘాల నాయకులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బాధితులకు నష్టపరిహారం అందించాలని దళిత సంఘాల నాయకులు కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అడిష నల్ కలెక్టర్‌ని కలిశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఆయా మండలాలలో ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులకు నష్టపరిహారం కొన్ని నెలల నుంచి అందడం లేదని వాటిని పూర్తిస్థాయిలో విచారించి నష్టపరిహారం అందించాలని బాధితుల పక్షాన దళిత సంఘాల నాయకులు కోరారు. ఇందుకు అడిష నల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అశోక్, అంజనేయులు, హను మంతు, మల్లాపురం అంజనేయులు, పరుమాల మాజీ సర్పంచ్ మన్యం పాల్గొన్నారు.

పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామ మాజీ ఎంపీటీసీ తిప్పమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి , భీమ్ రెడ్డి, కురుమన్న, బషీర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన అఖిలపక్ష కమిటీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/అయిజ

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఐజ నుంచి పులికల్ రోడ్డు పోలోను వాగు దగ్గర ఉన్న తాత్కాలికి బ్రిడ్జీ కొట్టుకుపోవడంతో దాదాపు పది గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , బ్రిడ్జీ వెంటనే పూర్తిచేయాలని, అలాగే తాత్కాలిక మరమ్మతులు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు మంగళవారం అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఐజ మున్సిపాలిటీలో భరత్ నగర్, దుర్గా నగర్ స్కూల్లో విద్యార్థులకు మౌలిక వసతులు మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మించి విద్యార్థులకు సౌకర్య వంతంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, హనుమంతు, పోలీస్ శరనప్ప మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం





జోగులంబ గద్వాలలో..

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి , ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయపతాకాన్నిఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి , క్రీడా వ్యవహారాల సలహాదారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని పేర్కొన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం 48 గంటల్లోనే అమలు చేయడం ద్వారా చరిత్ర సృష్టించిందని అన్నారు. మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఇప్పటి వరకు రూ. 87 కోట్ల 12 లక్షల మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 1.10 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుని, రూ.35 కోట్ల 55 లక్షల రూపాయలు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఆసుపత్రుల వైద్య సౌకర్యాలపై దృష్టిపెట్టిన ప్రభుత్వం, ప్రజా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సల పరిమితిని రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచిందని, ఇందులో కొత్తగా 163 చికిత్సలను చేర్చినట్లు పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 4,480 మంది పేదలు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలు పొందినట్లు తెలిపారు."మహాలక్ష్మీ పథకం" కింద వంట గ్యాస్‌ను రూ.500 రూపాయలకు అందిస్తున్నామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 42 లక్షల 90 వేల మంది లబ్ధి పొందు తున్నారన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 90,048 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. విద్యుత్ ఖర్చును తగ్గించేందుకు ప్రభుత్వం "గృహజ్యోతి పథకం" కింద 200 యూనిట్లకు మించకుండా వాడే విద్యుత్‌కి ఉచితంగా అందిస్తోందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల 62 వేల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని వివరించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 2.92 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా రూ.7.76 కోట్ల సబ్సిడీ అందించినట్లు పేర్కొ న్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు సొంత ఇల్లు కల నెరవేర్చడంలో ప్రభుత్వం ముందంజ వేసిందని, రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు ప్రభుత్వం విశేష సహాయాన్ని అందిస్తోందని అన్నారు. రుణమాఫీ కింద రెండు లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేసి, 22.22 లక్షల మంది రైతులకు రూ.17,869 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 45,202 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద 392కోట్ల 79లక్షలు జమ చేశామన్నారు. రైతులకు పంటల బీమా పథకం అందించేందుకు ప్రభుత్వం "ఫసల్ బీమా యోజన"లో చేరాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం "తెలంగాణ వ్యవసాయ , రైతు సంక్షేమ కమిషన్, విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం "తెలంగాణ విద్యా కమిషన్"ను ఏర్పాటు చేసిందని అన్నారు. అంగన్వాడీలకు ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం లాంటి పథకాలపై పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ అన్ని కార్యక్రమాలు తెలంగాణ ప్రజల కోసం విస్తృత ప్రయోజనాలను అందిస్తున్నా యన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేశారు. అంతకుముందు స్థానిక రాజీవ్ మార్గ్ నందు స్మృతి వనం లోని అమరవీరుల స్మారక స్థూపానికి కలెక్టర్ బీ.ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావు, ఆర్.డీ.ఓ. రామ్ చందర్, ఏ.ఓ. వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండల తుమ్మలపల్లి, ముచ్చోనిపల్లి గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో 70 ఏళ్లుగా సెప్టెంబర్ 17ను అధికారికంగా వియోచన దినోత్సవం జరపలేదు. మన ప్రియతమ ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ధైర్యంగా సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేయాలని ముఖ్య మంత్రి ఆదేశాలు జారీ చేశారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా సెప్టెంబర్ -17గా నిలుస్తుందన్నారు ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని కార్యాలయంలో దినోత్సవ కార్యక్రమాన్ని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు మండల అభివృద్ధి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం పంచాయతీ కార్యాలయం వద్దతెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. కేటీ దొడ్డి తెలం గాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా ఎస్సై త్రివర్ణ పతాకావిష్కరణ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలోహెడ్ కానిస్టేబుల్‌లు శ్రీధర్,రంజిత్ ,తి మ్మప్ప, కానిస్టేబుల్‌లు శ్రావణి, ప్రభాకర్ ,దాస్ నాయుడు ,మహేష్, రజిని బాబు,హోమ్‌గార్డ్ శ్రీను, మోహన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి చౌరస్తాలో పదవ బెటాలియన్ లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ రావు గారు రిజర్వు ఇన్స్పెక్టర్ లు గోపాల్ గారు, రాజారావు గారు, వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



గట్టులో..



ధరూర్‌లో..



జోగులంబ గద్వాలలో..



ఇటిక్యాలలో..

మహిళల రక్షణకు షీ టీమ్

- షీ టీం సభ్యులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల భద్రతకు షీ టీమ్ ప్రత్యేకంగా పనిచేస్తుందని షీ టీమ్ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం ఎస్పీ టీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. పోలీస్ షీ టీమ్ బృందం గద్వాల్ పట్టణం లోని వాగ్దేవి కళాశాల విద్యార్థినులకు షీ టీం సేవలు, వేదింపులకు గురై నప్పుడు షీ టీం ను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. అలగే వేధింపుల రకాలు, షి టీం ను అప్రోచ్ అయ్యే విధానం ను, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై, పోక్సో కేసుల నమోదు, శిక్షలు వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ మహేంద్ర, షీ టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు , లోకేశ్వరీ , విద్యార్థినులు పాల్గొన్నారు.

నాగర్‌దొడ్డిని సందర్శించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ



నవతెలంగాణ - మల్దకల్

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా అక్కడ నిర్మించిన నాగర్ దొడ్డి రిజర్వాయర్‌కు గత వారంలో కురిసిన వర్షాలకు నీటి నిల్వ ఎక్కువ కావడంతో గ్రామంలోని ఇండ్లలో నీరు ఊటగా వస్తుంది. మంగళవారం జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ గ్రామాన్ని సందర్శించారు. నాగర్‌దొడ్డి రిజర్వాయర్ క్రింద ఉన్న గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించాలని కోరారు.. త్వరలోనే నాగర్ దొడ్డి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, శంకర్, బాలు, మాజీ ఎంపీటీసీ రాముడు, భగవంతు, లక్ష్మీనారాయణ, మోహన్‌గౌడ్, మల్లీ గౌడ్, నర్సింహులు, రాము తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా తెలంగాణ జన సమితి సభ్యత్వ నమోదు



జోగులంబ గద్వాల : తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ జన సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలూరు ప్రకాష్ గౌడ్ , ఆర్ రామ్మోహన్‌లు మాట్లాడుతూ తెలంగాణ జన సమితిరాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 33 జిల్లాలు సభ్యత్వం కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా శాఖ సభ్యత్వ కార్యక్రమాలు చేసిందని అన్నారు.జన సమితి రాష్ట్రఅధినేత కోదండరాం సార్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్దామని రాబోయే పంచా యతీ జిల్లా పరిషత్ ఎన్నికలకు తెలం గాణ జన సమితి క్యాడర్ సిద్ధం కావాలని , తెలంగాణ జన సమితి గ్రామ స్థాయిలో పటిష్టం కొరకు తెలంగాణ జన సమితి సభ్యత్వ కార్యక్రమాలు విరివిగా చేయాలని పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మమేకమై మంచి సత్సంబంధాలు కలిగి సబ్బండ ప్రజల సమస్యలుపార్టీ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, మధు, రాజు ,ఇస్మాయిల్ , వీరేష్ వివిధ మండలాల నాయకులుసభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా అనంత పద్మనాభ స్వామి చతుర్దశి



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోనిఅఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు ఆది మద్యాం తరహితుడు ఆదిశిలా వాసుడు మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వయంభుగా వెలసిన అనంత పద్మనాభ స్వామి వ్రతం మంగళ వారం కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ధీరేంద్రదాస్, అర్చ కులు రమేష్, మధుసూదనాచారి , రమేష్, రవి అనంతశయన స్వామికి పంచా మృతాభిషేకాలు పుష్పార్చన అలంకార సేవ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భీమసేన చారి, రిటైర్డ్ ఈవో కేశవాచారి, పట్వారి అరవిందరావు, బాబు రావు, నందిన్నె ప్రకాష్ రావు, చంద్రశేఖర రావు, వెంకోబారావు పాల్గొన్నారు.

అదుపుతప్పిన.. స్కూల్ బస్

- తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రం నుంచి సద్దనోన్పల్లి అమరవాయి గ్రామాల పిల్లలను ఎక్కించుకుంటూ గద్వాల ప్రగతి విద్యానికేతన్ స్కూల్ బస్సు అదుపుతప్పి పడిపోయే స్థితికి చేరింది. ప్రైవేటు పాఠశాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సు పిల్లలతో గద్వాల్ కు వస్తూ పరమాల స్టేజి సమీపంలో అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయింది. ఎవరికి ఎలాంటి అపాయం జరగక పోవడంతో విద్యా ర్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అటుగా పోయే ప్రయా ణికులు ఊపిరి పీల్చు కున్నారు.బస్సు ప్రమాదానికి గురి కావడం చూసి ఆ పిల్లలను సురక్షితంగా బయటకు తీశారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులోని విద్యా ర్థులకు ఎలాంటి అపాయం జరగలేదు.

విద్యార్థినీకి ఘన సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎస్ రూబికను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన గోకారి, సువార్తమ్మ దంపతుల కుమార్తె ఎస్ రూబిక జాతీయ అగ్రికల్చర్ ఐకార్ విభాగంలో 383 ర్యాంకు, కేటగిరి విభాగంలో 48 ర్యాంకు సాధించినందుకు రంజిత్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను అభినందిస్తూ సన్మానించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రూబికకు ఇండియన్ పాలిటి బుక్‌ను బహూ కరించారు. ఈ కార్యక్ర మంలో కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయ కులు విష్ణు, శ్రీనివాస్ యాదవ్, మీసాలకిష్టన్న, లక్ష్మన్న రోషన్న, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

కల్తీకల్లు నివారించాలని ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలం గుడ్డెందొడ్డి గ్రామంలో కల్తీకల్లును విక్రయిస్తున్నారని, అలాగే పర్మిషన్ లేని దుకాణాలు నడుపు తున్నారని కల్తీకల్లు దుకా ణా లను మూసివేసి, వారిపై తగిన చర్యలు తీసుకొని, ప్రజలను అనారోగ్యం పాలవ కుండా కాపాడాలని కోరారు. లేనిచో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు వెంకటేశ్, రామాంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఘనంగా వినాయక నిమజ్జనం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.పదకొండు రోజులపాటు కొలువ దీరి పూజలు అందుకున్న గణనాథుడుని అలంకరించి వాడవాడలా ఊరేగించి యువకులు మహిళల బొడ్డెమ్మలతో యువకులు నృత్యాలతో ఊరేగించి గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతమ్మ గ్రామస్తులు పాపయ్య ఎల్లయ్య రమేష్ చంద్రమౌళి గౌడ్ సుందరయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నా

19న ఉద్యోగమేళా

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఈనెల 19న జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో 8 ప్రైవేట్ కంపెనీలలో పని చయుటకు 1640 ఉద్యోగ భర్తీకై ఉద్యోగమేల ను పీఎం కేకే సెంటర్ మరియు రామాలయం, శిశు మందిరం, స్కూల్ బిల్డింగ్ సాయి నగర్ కాలనీ నందు నిర్వహించే ఉద్యోగమేలకు హాజరు కావాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ జానీ పాషా ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తిగల ఎస్ఎస్సి, ఇంటర్,డిగ్రీ,ఐటిఐ, ఎంపీహెచ్డబ్ల్యూ ,ఏఎన్ఎం, జిఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ ,పోస్ట్ బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్, చదివిన వారు 18 సంవత్స రాల నుండి 30 సంవత్సరాల లోపు వయసు ఉన్నవా రో ఈ ఉద్యోగం మేలకు ఉదయం 10 గంటలకు 30 నిమిషాలకు హాజరుకావాలని ఎన్నికైన అభ్యర్థులకు వివిధ పోస్టుల వారిగా నెలకు 9000 నుండి 39,500 వరకు జీతంఇవ్వబడునని మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని ఫోన్ నెంబర్ 9948568830,, 950205227 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

అంబులెన్స్‌లోనే ప్రసవం

- ఆడబిడ్డకు పురుడు పోసిన సిబ్బంది..
- తల్లి బిడ్డ క్షేమం..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన ఓ ఆడబిడ్డకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే సిబ్బంది పురుడు పోయగా పండంటి ఆడ శిశువు జన్మించింది. అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన శివకుమార్ భార్య మంజుల(28)కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కి కాల్ చేయడంతో కల్వకుర్తి అంబులెన్స్ వెళ్లి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తుండగా.. మార్గమధ్యంలో తిమ్మన్నపల్లి గ్రామ సమీపంలోకి రాగానే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అప్రమత్తమైన 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్ పైలట్ అశోక్ కలిసి డెలివరీ చేసినట్లు తెలిపారు. అనంతరం తల్లి బిడ్డలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు.



ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని ఉన్న మండల పరిషత్ కార్యాలయంతో పాటు తహశీల్దార్ కార్యాలయంలోని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను తహసీల్దార్ సరితా రాణి ఎంపీడీవో చెన్నయ్య ఎగరవేశారు. కార్యక్రమంలోని అధికారులు పాల్గొన్నారు

ఇటిక్యాల : ఎర్రవల్లి చౌరస్తా నందు పదవ బెటాలియన్ లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమాండెంట్ శ్రీ కె సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తదుపరి అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ పాలన నుండి దేశ ప్రజలకు విముక్తి కలిగింది. కానీ తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలగలేదన్నారు. మరి ఆనాటి ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చాకచక్యంతో నిజాం నిరంకుశ పాలన నుండి సెప్టెంబర్ 17 1948 నాడు నిజాం పాలన నుంచి



తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగి, తెలంగాణ స్వతంత్ర భారతదేశంలో విలీనమైన రోజు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకోవడం సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు రిజర్వు ఇన్స్పెక్టర్‌లు గోపాల్ , రాజారావు, వెంకటేశ్వర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సోదర భావంతో పండుగలు జరుపుకుందాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సోదరభావం తో కలిసి మెలిసి పండుగలు పర్వదినాలు జరుపుకోవాలని అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ కూడలి వద్దకు ర్యాలీ గా వచ్చే భక్తులకు, మత పెద్దలకు ఆయన పూల హారాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మన మహబూబ్ నగర్ ప్రజలు ఎంతో సౌమ్యుల ని తరతరాలుగా ఈ పట్టణం లో శాంతి, సహ నం తో కలిసి మెలిసి పండు గలు జరుపుకునే సంప్రదాయం కొనసాగుతోందని అదే స్ఫూర్తిని భవి ష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే అని ఆయన స్పష్టం చేశారు. కలిసి ఉంటే కలదు సుఖం అనే నినాదంతో ఈ మహబూబ్ నగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధు సూదన్ రెడ్డి, సత్తూర్ చంద్ర కుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్ల రాములకు ఘన సన్మానం

నవ తెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన ఈ రాములు టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, న్యాయవాదిగా ఉంటూ పరిగి నియోజకవర్గం లో ప్రజలకు సామాజిక సేవ గుర్తించి ఈనెల 2న చెన్నైలో గ్లోబల్ హ్యూమన్ పిస్ యూనివర్సిటీలో డాక్టరేట్ వచ్చిన సందర్భంగా. మంగళవారం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాములు ఒక రాజకీయ నాయకునిగా, న్యాయవాదిగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అనేక సామాజిక సేవలు చేయడం వల్ల ఈరోజు డాక్టరేట్ రావడం వల్ల ఎంతో సంతోషంగా అని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాల్గొనాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మాజీ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైలం శంకర్, పసుపుల ప్రవీణ్, మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచన్పల్లి నర్సిములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ కర్నూల్ మధుసూదన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత

-మున్సిపల్ మేనేజర్ శ్రీ అశోక్ రెడ్డి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్

నవతెలంగాణ -అయిజ

అయిజ పురపాలక సంఘం - మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం పట్టణ పరిధిలో బిజిఆర్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులచే స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీ అశోక్ రెడ్డి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్ ,బిజిఆర్ స్కూల్ కరస్పాండెంట్ బాల వెంకట రెడ్డి, మున్సిపల్ స్టాఫ్ నరేష్, అశోక్,ప్రకాష్, రాకేష్,స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బైకు- లారీ ఢీ ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ మహమ్మదాబాద్

బైక్ ను ఢీకొట్టిన లారీ ఇద్దరు యువకులకు గాయాలు,ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మంగళవారం వికారాబాద్ జిల్లా దాదాపూర్ గ్రామానికి చెందిన రమేష్,రఘు మహబూబ్నగర్ నుండి స్వగ్రామానికి తిరిగి వెళ్తున్న సమయంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఎదురుగా వస్తున్న లారీ బైక్ ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి.రమేష్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది అని తెలిపారు.

26 నుంచి జిల్లా స్థాయి సైన్స్ మేళా,సంస్కృతిక పోటీలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఈనెల 26 నుంచి జిల్లాస్థాయి సైన్స్ మేళా, సాంస్కృతిక పోటీలు ఇండోర్ స్టేడియం గ్రౌండ్ వనపర్తి నందు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనేవారు ఈనెల 25 సాయంకాలం ఐదు గంటల లోగా తమ దరఖాస్తులను జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం నందు మర్రికుంట నందు గల రూమ్ నెంబర్ 201 లో సాయంత్రం ఐదు గంటల లోగా నేరుగా అందజేయాలన్నారు.ఇతర వివరాలకు ఆ కార్యాలయం నందు సంప్రదించాలని ఫోన్ నెంబర్ 9885851813 నీ సంప్రదించాలని వారు కోరారు.

వృత్తి శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా మైనార్టి సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి

వనపర్తిరూరల్ : మైనారిస్ కి చెందిన వారికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి నుండి వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థలను నియమించుటకు గాను గవర్నమెంట్, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుపకపాట్టు జిల్లా మైనార్టి సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైనటువంటి మైనార్టీస్ ముస్లిం ,సిక్కులు, ,బౌద్ధులు, జైనులు, పార్శికులకు చెందినవారికి వివిధ రంగాలలో ఐటిపా ,ఎడ్యుకేషన్ ,హెల్త్ ,అకౌంటింగ్ ,కన్స్ట్రక్షన్, వెటర్నరీ, డైరీ ,ఫ్యాషన్ డిజైనింగ్ ,బ్యూటీషియన్, హార్టికల్చర్, టూరిజం, హాస్పి టాలిటి, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్ ,సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ లలో వృత్తి శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎన్ ఎస్ డిసి, టాస్క్,మెప్మా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వి ఈ,, తో గుర్తింపు,, అనుసంధానము అయి ఉండవలెనని స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్‌తో గుర్తింపు పొంది ఉండవలెనని అర్హత ఆసక్తి కలిగిన వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను వీసీ, టిజిఎంఎఫ్ సి హెడ్ ఆఫీస్ ఐదో ఫ్లోర్ , రజక్ మంజిల్ నాంపల్లి హైదరాబాద్ నందు కార్యాలయంలో అక్టోబర్ 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు ఐడిఓసి కాంప్లెక్స్ వనపర్తి డిఎం డబ్ల్యూ ఆఫస్ రూమ్ నెంబర్ 207 నందు సంప్రదించాలని ఆమె తెలిపారు.

టిఎస్ పీఆర్‌టియూ వెల్దండ మండల అధ్యక్షునిగా రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ- వెల్దండ

టిఎస్ పీఆర్‌టియూ వెల్దండ మండల అధ్యక్షునిగా రాజేందర్ రెడ్డి నీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్దండ ఎంఆర్‌సి కార్యాలయంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏమిరెడ్డి రాజేందర్ రెడ్డి తోపాటు. ప్రధాన కార్యదర్శిగా గోరటి స్వామి , అసోసియేట్ అధ్యక్షులుగా కే జ్ఞానేశ్వర్,మహిళా ఉపాధ్యక్షురా లుగా పావని,కార్యదర్శిగా శ్రీనాథ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయులువిద్యాభివృద్ధికి కృషి చేయాలని తీయాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల సురేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు శ్రీ టి వెంకటరెడ్డి , వెల్దండ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ తదితరులు ఉన్నారు.